ర్యాండమైజేషన్‌తో ప్రిసైడింగ్ అధికారుల కేటాయింపు

జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హైమావతి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల మేరకు మొదటి విడత ర్యాండమైజేషన్ ద్వారా ప్రిసైడింగ్ అధికారుల కేటాయింపు చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హైమావతి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం గజ్వేల్,చేర్యాల, దుబ్బాక, హుస్నాబాద్ మున్సిపాలిటీలకు సంబంధించిన ప్రిసైడింగ్ అధికారులు,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేటాయింపులు పొందిన అధికారులకు ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా నిర్ణయించిన తేదీలలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఈడీఎం ఆనంద్, కలెక్టరేట్ ఎవో రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో కలకలం రేపుతున్న అభ్యర్థుల ప్రకటన

జహీరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీలో గురువారం రాత్రి 19 మంది అభ్యర్థుల లిస్టును పట్టణ అధ్యక్షుడు కండెం నర్సిలు ప్రకటించడంతో పట్టణంలో కలకం సృష్టిస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల మొదటి లిస్ట్ అంటూ నర్సింలు ప్రకటించిన జాబితాపై సెట్విన్ చైర్మన్ నందారం గిరిధర్‌రెడ్డి అభ్యంతరం తెలిపారు. పార్టీ అధిష్టానం పిసిసి అధ్యక్షుడి, ఇన్‌చార్జి మంత్రి, డిసిసి అధ్యక్షుల సంతాకాలు లేకుండానే జాబితా విడుదల చేయడంపై గిరిధర్‌రెడ్డి అధిష్టానానికి ఫిర్యాదు చేయడంతో శుక్రవారం మున్సిపల్ ఇన్‌చార్జి రాష్ట్ర మైనార్టీ సంక్షేమ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ విడుదల లిస్ట్‌పై వివరణ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల లిస్ట్ ఫైనల్ కాలేదన్నారు.

ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభ్యర్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలో విడుదల చేస్తామన్నారు. పట్టణంలో పార్టీ ముఖ్య నాయకుల మధ్య నెలకొన్న గ్రూపు తగాదాల వల్లే అభ్యర్థుల లిస్ట్ కొలిక్కి రావడం లేదని తెలుస్తోంది.

హుస్నాబాద్‌లో నామినేషన్ల స్వీకరణను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హైమావతి

ఉమ్మడి మెదక్ జిల్లాలో
ముగిసిన పుర పోరు నామినేషన్ల ఘట్టం

చివరి రోజు పోటాపోటీగా నామినేషన్ల దాఖలు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలోని సిద్దిపేట మున్సిపల్ మినహాయించి దుబ్బాక, చేర్యాల, హుస్నాబాద్, ప్రజ్ఞాపూర్-గజ్వేల్ మున్సిపాలిటీ లకు ఫిబ్రవరి 11న నిర్వహించే పోలింగ్‌కు గానూ ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు చివరి రోజు పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేశారు. ఈనెల 28 నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై శుక్రవారంతో ముగిసింది. మున్సి పల్ పోరుకు నామినేషన్ల ఘట్టం ముగియడంతో ప్రచారరంగంలోకి దిగడానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్ నుంచి ఉహించని రీతిలో భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. దీంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ టిక్కెట్ల కేటాయింపు ఆయా పార్టీల నాయకులకు పెద్ద తలనొప్పిగా మారిందని చెప్పక తప్పుదు. ఒక్కొక్క వార్డులో ముగ్గురికి పైగా నామినేషన్లు దాఖలు చేశారు. గెలుపు గుర్రాలకు టిక్కెట్లు కేటాయించాలని ఆయా పార్టీల నాయకులు ఛాలెంజ్‌గా తీసుకుంటున్నారు.

చేర్యాల మున్సిపాలిటీలో 12 వార్డులకుగానూ చివరి రోజు 59 నామినేషన్లు దాఖలయ్యాయి. మున్సిపాలిటీలో మొత్తం 85 నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్‌నుంచి 31, బిఆర్ఎస్ 26, బిజెపి 13, బిఎస్‌పి 1, సిపిఎం 2, సిపిఐ 1, ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ 2, స్వతంత్రులుగా 9 చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు. హుస్నాబాద్ మున్సిపాలిటీలో 20 వార్డులకుగానూ చివరి రోజు 119 నామినేషన్లు దాఖలు కాగా మొత్తం 149 నామినేషన్లు దఖాలైనట్లు అధికారులు తెలిపారు. కాగా బిఆర్ఎస్ 20, కాంగ్రెస్ 20, బిజెపి 20, జనసేన 6, బిఎస్‌పి 5, స్వతంత్రులుగా 78 మంది నామినేషన్లు దాఖలుచేశారు. ప్రజ్ఞాపూర్-గజ్వేల్ మున్సిపాలిటీలోని 20 వార్డులకుగానూ చివరిరోజు 110 నామినేషన్లు దాఖలు కాగా మొత్తం 186 నామినేషన్లు దాఖలయ్యాయి. బిజెపి 39, బిఎస్‌పి 1, సిపిఎం 2, కాంగ్రెస్ 53, బిఆర్ఎస్ 57 ఇతర రిజిస్టర్ పార్టీలు 12 మంది, స్వతంత్రులు 22 మంది చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు. దుబ్బాకలో 20 వార్డులకు 232 నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తంమీద మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ఘట్టం ముగిసింది. 31న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 3 నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉండడంతో ఎవరు బరిలో ఉంటారో ఎవరు తప్పుకుంటారో వేచిచూడాలి. ప్రశాంతంగా ముగిసిన పురపాలక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ..

గుమ్మడిదల మున్సిపాలిటీలో 169 నామినేషన్లు...

గుమ్మడిదల, జనవరి 30 ప్రభాతవార్త : గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో మూడు రోజులుగా కొనసాగిన నామినేషన్ ప్రక్రియ శుక్రవారం ముగిసింది. మున్సిపల్ కమిషనర్ దశరథ్ వెల్లడించిన వివరాల ప్రకారం, 28.01.2025 నుంచి 30.01.2025 వరకు మొత్తం 169 నామినేషన్లు దాఖలయ్యాయి. తేదీల వారీగా చూస్తే 28న 6 నామినేషన్లు, 29న 76 నామినేషన్లు, 30న 87 నామినేషన్లు నమోదయ్యాయి.పార్టీల వారీగా మొత్తం నామినేషన్లు ఇలా ఉన్నాయి: కాంగ్రెస్: 68, బిఆర్ఎస్: 46 బీజేపీ: 27, టిఎస్‌పి : 1 సిపిఐ : 1, స్వతంత్రులు: 23 ఇతర/నమోదు చేసుకున్నవారు: 3 నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగిందని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని కమిషనర్ దశరథ్ తెలిపారు. తదుపరి దశల్లో నామినేషన్ల పరిశీలన, ఉప సంహరణ గడువులు షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో రాజకీయ ఉత్సాహం పెరిగిందని అధికారులు తెలిపారు.

అందోలు-జోగిపేట మున్సిపాలిటీలో 156...

జోగిపేట, జనవరి 30, ప్రభాతవార్త: మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియకు చివరిరోజైన శుక్రవవారం మొత్తం 93 మంది నామినేషన్లు దాఖలు చేశారు. అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో మొత్తం ఇరవై వార్డులుండగా మూడురోజుల్లో కలిపి 156 నామినేషన్లు దాఖలైనట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. ఇందులో బిజెపి నుంచి 40 మంది, కాంగ్రెస్ నుంచి 57 మంది, బిఆర్ఎస్ నుంచి 42 మంది, స్వతంత్రులు 17 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. కాగా, శుక్రవారం కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు చెందిన అభ్యర్థులు కొందరు భారీఎత్తున టపాసులు పేలుస్తూ, భాజాభజంత్రీలు, కార్యకర్తల నృత్యాల మధ్య ర్యాలీగా వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్లకు చివరిరోజు కావటంతో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. నామినేషన్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుడా జోగిపేట సిఐ అనిల్‌కుమార్, ఎస్ఐ పాండులు కట్టుదిట్టంగా వ్యవహరించారు. మొత్తానికి నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.

రామాయంపేటలో 118...

రామాయంపేట, జనవరి 30, ప్రభాతవార్త : రామాయంపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ శుక్రవారం ముగిసింది. 12 వార్డులకుగాను 69 అభ్యర్థులు, 118 నామినేషన్‌లు దాఖలైనట్లు మున్సిపల్ ఎన్నికల ప్రత్యేక అధికారి సాయిబాబా తెలిపారు. అందులో కాంగ్రెస్ 39, బిఆర్ఎస్ 31, బిజెపి 27, ఇండిపెండెంట్ 20, టిజిఎస్ఈసీ నుండి ఒక్కరు అభ్యర్థులు నామినేషన్ వేశారన్నారు. శనివారం నుండి నామినేషన్ పరిశీలనలు జరుగుతాయని తెలిపారు.

సదాశివపేట మున్సిపాలిటీలో...

సదాశివపేట, జనవరి 30 (ప్రభాతవార్త): పురపాలక సంఘ ఎన్నికల ప్రక్రియ 28వ తేదీ నుంచి ప్రారంభమైంది. నామినేషన్లు వేయడానికి శుక్రవారం మంచి రోజు చివరి తేదీ కావడంతో పోటీ చేసే అభ్యర్థులు అధిక సంఖ్యలో నామినేషన్ వేశారు. పార్టీ టికెట్ దక్కని ఐదవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, టిఆర్ఎస్ పార్టీలోకి మారి 18వ వార్డు నుండి పోటీ చేయుచున్నారు. అలాగే 14వ వార్డు నుండి టిఆర్ఎస్ పార్టీ టికెట్ దక్కకపోవడంతో బిజెపి నుండి పోటీ చేస్తున్నారు. ఆరవ వార్డు మాజీ కౌన్సిలర్ గుండు రవికి కాంగ్రెస్ టికెట్ కేటాయించకపోవడంతో అతను ఇండిపెండెంట్గా రంగంలోకి దిగాడు. నామినేషన్ల చివరి రోజు శుక్రవారం సదాశివపేట పట్టణంలో పోటీ చేసే అభ్యర్థుల ఊరేగింపులతో చూపరులకు పెద్ద జాతరను తలపించింది. ఎనిమిదవ వార్డు నుండి టిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేయుచున్న కొత్త గొల్ల సోమశేఖర్ భారీ కాన్వాయ్‌తో కాలనీలోని ప్రజలంతా కలిసిరాగా డప్పు చప్పుళ్లతో, బోనాల ఊరేగింపుతో ఆటలు ఆడుతూ దుర్గమ్మ గుడికి చేరుకొని, నామినేషన్ పత్రాలతో అమ్మవారికి పూజలు జరిపి నామినేషన్ వేశారు. అభ్యర్థి వెంట నామినేషన్ వేయడానికి ఇద్దరిని మాత్రమే పోలీసులు లోపలికి అనుమతించారు. ఎలాంటి ఆవాచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు నిరంతరంగా పర్యవేక్షించారు.

తప్పులు లేకుండా నామినేషన్ ప్రక్రియ జరగాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

రామాయంపేట, జనవరి 30, ప్రభాతవార్త :

మున్సిపల్ నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరగాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. అలాగే నామినేషన్ దరఖాస్తుల్లో తప్పులు లేకుండా నింపాలని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు. ఈ మేరకు శుక్రవారం రామాయంపేట మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియను ఎంపీడీవో కార్యాలయంలో సాధారణ పరిశీలకులు రవి కిరణ్‌తో కలిసి పరిశీలించారు. నామినేషన్ పత్రాలను, వివిధ రిజిస్టర్లను పరిశీలించారు. ఎన్నికల సిబ్బందికి పలు సలహాలు సూచనలు అందించారు. ఎన్ని వార్డులు ఉన్నాయి? ఎన్ని నామినేషన్ వచ్చాయని ? సాధారణ పరిశీలకులు ఎన్నికల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ తప్పులు లేకుండా నామినేషన్ ప్రక్రియ జరగాలని, నామినేషన్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవాలని, మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఎన్నికల సంఘం నియమ నిబంధనను తూచా తప్పకుండా అనుసరించి నామినేషన్ ప్రక్రియ కొనసాగాలన్నారు. నామినేషన్ పత్రాలతో పాటు జతచేసే జిరాక్స్‌లను సరిచూసి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దేవేందర్ ఉన్నారు.

రామాయంపేటలో నామినేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

బిల్లులు వసూలు చేస్తున్న అధికారులు

ఎన్నికలు వచ్చే...ఆదాయం తెచ్చే!

నల్లా బిల్లులు, ఆస్తి పన్ను చెల్లిస్తున్న అభ్యర్థులు..

మూడు రోజుల్లోనే రూ. 11 లక్షలు వసూలు

నారాయణఖేడ్, జనవరి 30, ప్రభాతవార్త: మునిసిపల్ ఎన్నికల పుణ్యమా అని నారాయణఖేడ్ పురపాలికలో సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న మొండిబకాయలు వసూలవుతున్నాయి. కౌన్సిలర్‌గా పోటీచేసే అభ్యర్థులు సంబంధిత మున్సిపాలిటీలకు ఎలాంటి బకాయిలు ఉండరాదు. ఈ నేపథ్యంలో అభ్యర్థుల ఆస్తిపన్నులు, కుళాయిల బిల్లులు చెల్లించేందుకు ముందుకు వస్తున్నారు. పన్నుల వసూళ్లకు నామినేషన్ కేంద్రంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. అలాగే మున్సిపల్ కార్యలయంలోనూ కౌంటర్ ఏర్పాటు చేశారు. పోటీ చేయాలనుకునేవారు ఇంటి నెంబర్‌పై ఆస్తి పన్ను ఎంత ఉంది నల్ల బిల్లు ఎంత ఉందని తెలుసుకొని ఎప్పటికప్పుడు నగదు, ఫోన్ పే, గూగుల్ పే ద్వారా చెల్లిస్తున్నారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో మూడురోజుల్లో రూ. 11 లక్షల వసూలయ్యాయని మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ తెలిపారు. ఇదిలా ఉండగా ప్రతిపాదించే అభ్యర్థుల సైతం మున్సిపాలిటీలకు బకాయిలు ఉండరాదు. ఈ నేపథ్యంలో వారు ఇంటి పన్నులు నల్ల బిల్లులు చెల్లిస్తున్నారు. అభ్యర్థులను ప్రతిపాదించేవారు ప్రతి ఒక్కరికి ఒకరు ఉండాల్సి వస్తుంది. ప్రతిపాదకుల బిల్లులు ఆయా పార్టీల నుండి నిలబడ్డ అభ్యర్థులే చెల్లిస్తున్నారు. ఏదేమైనాప్పటికీ మున్సిపల్ ఎన్నికలు రావడం బిల్లులు వసూలు కావడం ఎంతో కొంత ఆదాయం వచ్చిందని చెప్పవచ్చు.

ఫోటో రైటప్, ఎస్ఆర్‌డి 11:సంక్షేమ శాఖ అధికారి కె. లలిత

అంతర్గత ఫిర్యాదు కమిటీలు ఏర్పాటు చేయాలి

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లలిత

సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 30, ప్రభాతవార్త :

సంగారెడ్డి జిల్లాలోని అన్ని కార్యాలయాలు, సంస్థలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలకు చెందిన సంస్థల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం - 2013 (పోష్‌అక్ట్) ప్రకారం తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదు కమిటీ (ఇంటర్నల్ కమిటీ - ఐసీ) ఏర్పాటు చేయాల్సి ఉంటుందని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె.లలిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే, ఏర్పాటు చేసిన ఐసీ వివరాలను కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని శిబాక్స్ పోర్టల్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని సూచించారు. వివరాలను పోర్టల్‌లో నమోదు చేయని సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు.

ఎన్నికల ప్రచార ఖర్చులపై పకడ్బందీ నియంత్రణ

అనుమానాస్పద లావాదేవీలపై గట్టి నిఘా

జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్

సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 30, ప్రభాతవార్త :

జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిస్పక్షపాతంగా నిర్వహించేందుకు ఎన్ని కల ప్రచారఖర్చులపై పకడ్బందీగా నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికలు పూర్తయ్యేవరకు ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, ఏఈఓల బృందాలు అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏంసిసి, ఎంసిఎంసి, నోడల్ అధికారులు, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాలు, ఏఈఓలు తదితరులతో నిర్వహించిన సమీక్షసమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల వ్యయ నియంత్రణలో అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు కీలకపాత్ర పోషిస్తారని పేర్కొ న్నారు. ఎన్నికల ప్రచార ఖర్చులు ప్రతి అభ్యర్థి ఖాతాలో నమోదు చేయాలని, ఎన్నికలను ప్రభావితంచేసే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ముఖ్యంగా డబ్బు, మద్యం,విలువైన వస్తువులు తదితరాలను పంపిణీ చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమానాస్పద లావాదేవీలు, బల్క్‌గా సరఫరా అవుతున్న వస్తువులు, నగదు కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వ్యయ నియంత్రణలో భాగంగా ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి బృందాలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ గట్టి నిఘా కొనసాగించాలన్నారు. ఎన్నికల ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచిం చారు. అదేవిధంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పకడ్బందీగా అమలు చేయాలని, ఏ చిన్న ఉల్లంఘనకైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా అధికారులు సమిష్టిగా పనిచేసినప్పుడే ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో జానకి రెడ్డి, ఎక్సైజ్ శాఖ అడిషనల్ సూపరింటెండెంట్, డిసిఓ కిరణ్ కుమార్, ఎం.సి.సి నోడల్ అధికారి జగదీష్, ఎంసిఎంసి నోడల్ అధికారి విజయ లక్షి , ఎల్‌డిఎం నర్సింగ్‌రావు, ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి బృందాలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో ముగిసిన నామినేషన్ల పర్వం

394 నామినేషన్లు దాఖలు

సంగారెడ్డి మున్సిపాలిటీ జనవరి 30, ప్రభాతవార్త:

మున్సిపాలిటీలకు నామినేషన్లు వేసే చివరి రోజు శుక్రవారం జిల్లాలోని మున్సిపాలిటీల నామినేషన్ల ప్రాంగణాలు నమినషన్లు వేసే అభ్యర్థులతో కిటకిటలాడాయి. నామినేషన్ దాఖలు చేయడానికి చివరి రోజు కావడంతో అభ్యర్థులు వాళ్ళ అనుచరుల హంగామాలతో, మున్సిపాలిటీ పట్టణాలు, పార్టీ నాయకుల కార్యకర్తల నినాదాలతో, టపాసులు కాల్చుతూ నామినేషన్ వేయడానికి బారులు తీరుతూ ర్యాలీగా వస్తుండటంతో కొన్ని వార్డులు హోరెత్తించాయి. ఇది ఇలా ఉండగా సంగారెడ్డి మున్సిపాలిటీలో జరుగుతున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను శుక్రవారం రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు గౌతం పరిశీలించారు. ఆయన వెంట అదనప కలెక్టర్ పాండు, సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సంగారెడ్డి డిఎస్పీ సత్తయ్య గౌడ్ లు ఉన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 38 వార్డులకు గాను శుక్రవారం చివరి రోజున నాటికి మొత్తం 394 నామినేషన్లు వచ్చాయని కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నామినేషన్లు వేసే మున్సిపాలిటీ కార్యాలయంలో సంగారెడ్డి డిఎస్పి సత్తయ్య గౌడ్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

హుస్నాబాద్ రూరల్, జనవరి 30, ప్రభాతవార్త

విధుల్లో నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి హెచ్చరించారు. గురువారం రాత్రి హుస్నాబాద్ పట్టణంలోని వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, బాలుర వసతి గృహంలో విద్యార్థులకు మెనూ పాటించకుండా నాణ్యత లేని ఆహారం పెడుతున్నారని విద్యార్థులు ధర్నా నిర్వహించగా విషయం తెలుసుకున్న కలెక్టర్ శుక్రవారం వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సమస్యకు గల కారణాలను క్షేత్రస్థాయిలో ఆరా తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధి నిర్వహణలో సిబ్బంది నిరక్ష్యంగా వ్యవహరించరాదని, ధర్నాపై విద్యార్థుల ద్వారా విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని తహసీల్దార్ లక్ష్మారెడ్డిని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వసతి గృహాన్ని తరచుగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం వంటగదిని పరిశీలించి, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. కూరలు నాణ్యతతో ఉండాలని, కామన్ డైట్ మెనూ ప్రకారం తప్పనిసరిగా భోజనం తయారు చేయాలన్నారు. వసతి గృహం లోపల, బయట పరిశుభ్రత పాటించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి విద్యార్థుల స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని హాస్టల్ వెల్ఫేర్ అధికారి మల్లేశంకు సూచించారు.విద్యార్థులకు భోజనం, వసతి విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, విధుల్లో నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి, తహసీల్దార్ లక్ష్మీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ వెల్ఫేర్ అధికారి మల్లేశంతో మాట్లాడుతున్న కలెక్టర్ హైమావతి

జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యదర్శి శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టర్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

హైదారాబాద్ నుంచి సిద్దిపేట మీదుగా కరీంనగర్ జిల్లాలో నిర్వహించనున్న పలు సమావేశాలకు హాజరయ్యేందుకు శుక్రవారం వెళ్తున్న జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యదర్శి గుడె శ్రీనివాస్ హరిత మినర్వా హోటల్‌లో విశ్రాంతికోసం కాసేపు ఆగారు. గుడె శ్రీనివాస్‌ను జిల్లాకలెక్టర్ కె.హైమావతి మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల ప్రస్తుత పరిస్థితి వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ డైరెక్టర్ సునీల్‌కుమార్‌బాబు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి అబ్దుల్ హమీద్‌తో పాటు ఇతర అధికారులు ఉన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

మెదక్ జిల్లాలో 47 సమస్యాత్మక కేంద్రాల గుర్తింపు

మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

రామాయంపేట, జనవరి 30, ప్రభాతవార్త : మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని, అందుకు ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం రామాయంపేట నామినేషన్ కేంద్రాన్ని పర్యవేక్షించారు. అనంతరం సిద్దిపేట చౌరస్తాలో ఏర్పాటు చేసిన పోలీస్ ఔట్‌పోస్ట్‌ను పరిశీలించి, పలు వాహనాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 150 పోలింగ్ కేంద్రాలకు గాను 47 సమస్యాత్మక కేంద్రాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. అలాగే ఎలాంటి అల్లర్లు జరగకుండా ముందస్తుగా 1200 మందిని బైండోవర్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎవరైనా 50 వేలకు మించి నగదు తరలించరాదని పేర్కొన్నారు. ఇప్పటికే పలుచోట్ల అక్రమంగా దంపు చేసిన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఎన్నికల్లో అభ్యర్థులు ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు మద్యం, డబ్బులు పంచితే కేసులు నమోదు అవుతాయన్నారు. ఆయన వెంట స్థానిక సీఐ వెంకటరాజాగౌడ్, ఎస్ఐ బాలరాజు తదితరులు ఉన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

నర్సాపూర్ రూరల్, జనవరి 30, ప్రభాతవార్త: అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధి బ్రాహ్మణపల్లి విట్టల్ తండాలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ రంజిత్ కుమార్ కథనం ప్రకారం.. విఠల్ తండాకు చెందిన బిక్షపతి(48), వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా విఠల్ ఇటీవల డీసీఎం వాహనం కోనుగోలు చేయడానికి అప్పులు చేశాడు. చేసిన అప్పు ఎలా తీర్చాలో అని కుటుంబసభ్యుల వద్ద మదనపడుతుండేవాడు. గత 28వ తేది బుధవారం రాత్రి పొలం వద్దకు వెళ్లి వచ్చి భోజనం చేసి పడుకున్నాడు. అప్పుల బాధతో మనస్థాపం చెందిన బిక్షపతి గడ్డి మందు తాగి వాంతులు చేసుకొని పడి ఉన్నాడు. ఇది గమనించిన కుటుంబసభ్యులు వెంటనే స్థానికంగా ఉన్న ఏరియా ఆసుపత్రికి తరలించగా, వైద్యుల సలహామేరకు సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. కుమారుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంజిత్‌కుమార్ తెలిపారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

వెల్దుర్తి, జనవరి 30, ప్రభాతవార్త:

చేపల వేటకని వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. మండలంలోని మహమ్మద్‌నగర్ తండా చెందిన రమనత్ గోపాల్(37) ధర్మారం

గాంధీవిగ్రహానికి నివాళులు అర్పించిన కార్పొరేటర్



గాంధీవిగ్రహానికి నివాళులర్పిస్తున్న సింధూ ఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం, జనవరి 30, ప్రభాతవార్త:
మహాత్మాగాంధీ 78వ వర్ధంతిని పురస్కరించుకుని భారతీనగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీ పరిధిలోగల మహాత్మాగాంధీ విగ్రహానికి శుక్రవారం కార్పొరేటర్ వెన్నవరం సింధూఆదర్శ్‌రెడ్డి పూలమాలలువేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, యువకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి కార్పొరేటర్ నివాళులు



గాంధీవిగ్రహానికి నివాళులర్పిస్తున్న పుష్పనగేష్

రామచంద్రాపురం, జనవరి 30, ప్రభాతవార్త:
జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని రామచంద్రాపురంలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలోని గాంధీవిగ్రహానికి కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పీపటర్ జైపాల్, బైకన్ నవీన్ యాదవ్, తొంట నర్సింహా, సామ్రాట్, రవి, ఎల్వర్తి మల్లేష్, కారికే నరసింహా, కాశాల ఐలేష్, కాశాల వీరేశం, ఆలూరి లక్ష్మీనారాయణ, సుంకు స్వామి తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడిని మరిచిన నాయకులు

అల్లాదుర్గం, జనవరి 30, ప్రభాతవార్త:
మహనేత, మహాత్మాగాంధీ వర్ధంతిని శుక్రవారం జరుపుకోవాల్సిన నాయకులు ఆ మహనీయుడినే మరిచిపోయారు. కనీసం నివాళులు అర్పించేందుకు సైతం నాయకులకు గాంధీ వర్ధంతి గుర్తుకు రాకపోవడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. మండలకేంద్రమైన అల్లాదుర్గంలోని బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన గాంధీ విగ్రహానికి ఏ ఒక్క నాయకుడు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు చిన్న పూలమాల వేసి నివాళులర్పించే సమయం, తీరిక లేకపోవడం దారుణమని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను పరిష్కరించాలంటే నిరసనలు, ఆందోళనలు చేసే క్రమంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందిస్తూ ఉంటారు. సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాలు అందించే అధికారులకు, సిబ్బందికి గాంధీవర్ధంతి నాడు కనీసం రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించకపోవడం విచారకరమని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

సంస్కృతీసంప్రదాయాలను కాపాడాలి..

ట్రెడిషనల్ డే లో పాల్గొన్న సర్పంచి జంగం రేణుక

పెద్దశంకరంపేట, జనవరి 30, ప్రభాతవార్త:
సంస్కృతీసంప్రదాయాలను ప్రతీ ఒక్కరూ కాపాడాలని సర్పంచి జంగం రేణుక అన్నారు. శుక్రవారం స్థానిక సంస్కార్ విద్యాలయంలో ట్రెడిషనల్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గులపోటీలు, మెహందీ, సంప్రదాయ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఆసూరి చంద్ర, సుమలత, విహెచ్‌పి అధ్యక్షురాలు కలాలి రాజేశ్వరి, ఉపాధ్యక్షురాలు సరళ, కరెస్పాండెంట్ సీతారామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన సిఎం కప్ క్రీడలు

క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేసిన దృశ్యం

ములుగు, జనవరి 30, ప్రభాతవార్త:
ములుగు మండలకేంద్రంలో రెండురోజుల పాటు జరిగిన మండల స్థాయి సిఎం కప్ క్రీడలు విజయవంతంగా ముగిసినట్లు సిఎం కప్ టోర్నమెంట్ కన్వీనర్, మండల విద్యాధికారి ఉదయభాస్కర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ముగిసిన క్రీడల్లో గెలుపొందిన విజేతలకు ములుగు ఎస్ఐ రఘుపతి, ఎంపిడివో మేరీ స్వర్ణకుమారి, స్థానిక సర్పంచి తీగుళ్ల కనకయ్య, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కొన్యాల బాల్‌రెడ్డిలతో కలిసి బహుమతులను అందజేశారు. మండల స్థాయి కబడ్డీ పోటీల్లో బాలుర విభాగంలో ప్రథమ స్థానం క్షీరసాగర్, ద్వితీయ స్థానం కొత్యాల, బాలికల విభాగంలో ప్రథమ స్థానం లక్ష్మక్కపల్లి, ద్వితీయ స్థానం ములుగు, వాలీబాల్ బాలుర విభాగంలో ప్రథమ స్థానం మామిడ్యాల, ద్వితీయ స్థానం అచ్చాయిపల్లి, బాలికల విభాగంలో ప్రథమ స్థానం క్షీరసాగర్, ద్వితీయ స్థానం ములుగు, ఖోఖో బాలుర విభాగంలో ప్రథమ స్థానం గంగాధర్‌పల్లి, ద్వితీయ స్థానం ములుగు, బాలికల విభాగంలో ప్రథమ స్థానం క్షీరసాగర్, ద్వితీయ స్థానం కొత్తూరు, బాస్కెట్‌బాల్ బాలుర విభాగంలో ప్రథమ స్థానం లక్ష్మక్కపల్లి, ద్వితీయస్థానం ములుగు, బాలికల విభాగంలో ప్రథమ స్థానం లక్ష్మక్కపల్లి, ద్వితీయ స్థానం ములుగు జట్లు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. మండల స్థాయి క్రీడల నిర్వహణకు సహకరించిన నిర్వాహకులు, పిఇటిలు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు షేక్ అక్బర్, సర్పంచులు శేఖర్, మమత కనకయ్యయాదవ్, సురేందర్, నాయకులు శ్రీధర్‌రెడ్డి, ఆయాగ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యదర్శులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠువ్యాధి నివారణపై అవగాహన

అల్లాదుర్గం, జనవరి 30, ప్రభాతవార్త:
కుష్ఠువ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకరించాల్సిన అవసరం ఉందని మండలంలోని గడిపెద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు అశ్విని పేర్కొన్నారు. పిహెచ్‌సిలో శుక్రవారం జాతీయ కుష్ఠువ్యాధి నివారణ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. శరీరంపై స్పర్శ లేని మచ్చలు కానవస్తే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. చికిత్సలో వ్యాధి నివారణ అవుతుందన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రవీందర్, దస్తిరం, నాగమణి, స్వర్ణ, హలీం, గ్రామస్థులు నర్సింలు, పోచయ్య, వీరయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

హరీష్‌రావు, కెటిఆర్‌లకు సిట్ నోటీస్ ఇవ్వడం దారుణం

-నర్సాపూర్ మున్సిపల్‌పై మళ్లీ గులాబీ జెండాను ఎగరవేస్తాం
-కాంగ్రెస్ పార్టీకి కౌన్సిలర్ అభ్యర్థులే కరువు
-ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఎమ్మెల్సీ, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ వెంకట్రాంరెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి తదితరులు

నర్సాపూర్, జనవరి 30, ప్రభాతవార్త:
నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ పీఠంపై మళ్లీ గులాబీ జెండా ఎగురవేస్తామని అదేవిధంగా గెలుపొందే టిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థుల కోసం సర్వే చేశామని కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందని పేర్కొంటూ కాంగ్రెస్ పార్టీకి ఈ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి కౌన్సిలర్ అభ్యర్థులే కరువయ్యారని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఎమ్మెల్సీ, నర్సాపూర్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి వెంకట్రాంరెడ్డిలు అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ మంత్రులు హరీష్‌రావు, కెటిఆర్‌లకు ఫోన్ టాపింగ్ పేరిట సిట్ నోటీస్ ఇచ్చిందని, ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ తెచ్చిన వ్యక్తి కెసిఆర్‌కు సిట్ నోటీస్ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికల కోసమే కాంగ్రెస్ డ్రామా ఆడుతుందంటూ వారు ఆరోపించారు. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల కోసం బిఆర్ఎస్ పార్టీ తరఫున నిలబడే కౌన్సిలర్ అభ్యర్థులను సర్వే చేసిన అనంతరం కౌన్సిలర్ అభ్యర్థులను ప్రకటించడం జరిగిందన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ పదవి బిఆర్ఎస్ పార్టీదేనని ప్రస్తుతం జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని అన్నారు.

కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, మాజీజడ్పి కొషన్ మెంబర్ మన్సూర్, సీనియర్ నాయకులు సంతోష్‌రెడ్డి, సత్యంగౌడ్, మండల అధ్యక్షులు శేఖర్, పట్టణ అధ్యక్షులు పంబల్ల బిక్షపతి, బాల్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, రింగుల ప్రసాద్, తొంట వినయ్, తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆధునీకరణ

-ఎంపి ఈటల రాజేందర్

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 30, ప్రభాతవార్త:
ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. సి.ఎస్.ఆర్ ఫండ్స్ ద్వారా సేల్స్‌ఫోర్స్ సంస్థ వారి సౌజన్యంతో ప్రభాకర్ రెడ్డి నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని పూర్తిగా మరమ్మతులు చేసి ఆధునీకరించిన అనంతరం పాఠశాలభవన ప్రారంభోత్సవ కార్యక్రమం మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేతుల మీదుగా బూరుగుపల్లి రామ్మోహన్ ఆధ్వర్యంలో అధికారికంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు అందినప్పుడే నాణ్యమైన విద్య సాధ్యమవుతుందని ఈ తరహా సిఎస్ఆర్ కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, సేల్స్‌ఫోర్స్ సంస్థ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి చేయూతనివ్వడం ప్రశంసనీయమని అన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాల పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలకు ఆధునిక సౌకర్యాలు కల్పించడమే నిజమైన సామాజికసేవ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆల్‌ఇండియా బంజారా సేవాసంఘం అవిర్భావ వేడుకలు

హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:
ఆల్ ఇండియా బంజారా సేవాసంఘం 74వ ఆవిర్భావదినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మింట్ కాంపౌండ్‌లోని గిరిజన విద్యుత్ భవన్‌లో రాష్ట్ర అధ్యక్షులు మోహన్‌సింగ్ రాథోడ్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి అమర్‌సింగ్ తిలావత్, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, రిటైర్డ్ ఐపిఎస్ కే.జగన్నాథరావు రిటైర్డ్ ఐపిఎస్, రవీంద్ర నాయక్, జాతీయ ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి సంఘం ఆవిర్భావం 1953 నుంచి ఇప్పటివరకు బంజారా సమాజ అభ్యున్నతికి చేసిన పోరాటాలు, సేవలను వక్తలు గుర్తుచేశారు. అలాగే బంజారాసమాజ హక్కులు, విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం, ముఖ్యంగా ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో 12 మున్సిపాలిటీలలో చైర్మన్‌లు కావలసిన దాన్ని 2011 జనాభా ఆధారం చేసుకుని ఐదుకి తగ్గించి బంజారాలను రాజకీయంగా తొక్కిపెట్టడానికి కుట్రలు చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు జరగకుండా చూడవలసిన బాధ్యత పాలకులపై ఉందని లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సుమన్ రాథోడ్, లక్ష్మణ్‌నాయక్, కిషన్‌నాయక్, శివాజీనాయక్, నారాయణనాయక్ ప్రధాన కార్యదర్శి, బస్కినాయక్ భానోత్, సీతారాం నాయక్, విష్ణునాయక్, రవీంద్రనాయక్, అశోక్ రాథోడ్, కునాల్ రాథోడ్, హరి సింగ్‌యాదవ్, భీముడునాయక్, మాలునాయక్ రాష్ట్ర నాయకులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నిందితులను పట్టించిన 'పులిగోరు గొలుసు' - ఆభరణాలు, నగదు స్వాధీనం

జూబ్లీహిల్స్, జనవరి 30, ప్రభాతవార్త:
జూబ్లీహిల్స్‌లో బ్యాంకు మేనేజర్ ఇంట్లో చోరీ కేసులో ఒక పులిగోరు గొలుసు ఇద్దరు నిందితులను పట్టిచింది. ఇంట్లో చోరీ చేసిన పనిమనిషి సహజీవనం చేస్తున్న వ్యక్తికి పులిగోరు చేయించి తన సామాజిక మాధ్యమ ఖాతాలో ఫొటోలు పెట్టింది. కేసు దర్యాప్తు చేస్తున్న బృందం ఈ విషయాన్ని గుర్తించి నిందితులను అరెస్టుచేశారు. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్‌నంబరు2లో నివసించే బ్యాంకుమేనేజర్ ఎస్ఎల్ఎస్ మహిత ఇంట్లోని వార్డ్‌రోబ్‌లో పెట్టిన దాదాపు 430 గ్రాముల బంగారు ఆభరణాలు మాయమయ్యాయి. జనవరి 10న సొంతూరికి వెళ్లి జనవరి 17న తిరిగి వచ్చిన ఆమె ఇంట్లో గమనించగా ఆభరణాలు కనిపించలేదు. దీంతో దాదాపు రూ. 8.6లక్షల విలువైన ఆభరణాలు చోరికి గురైనట్లు ఆమె జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంట్లో పనిచేసే సహాయకురాలిపై అనుమానం ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలోనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన జూబ్లీహిల్స్ డిఐ సత్యనారాయణ, డిఎస్పై సతీష్‌లు పనిమనిషి దుర్గాభవానీపై దృష్టి పెట్టారు. తొలుత విచారించగా ఆమె తనకు సంబంధం లేదని పోలీసులకు తేల్చిచెప్పింది. కాగా ఆమె వ్యవహారశైలిపై దృష్టి పెట్టిన పోలీసులు ఆమె తన సామాజిక మాధ్యమాల్లో పెట్టిన ఫొటోలను గుర్తించారు. అందులో ఆమెతోపాటు ఉన్న వ్యక్తి ఒకరు పులిగోరుతో ఉన్న బంగారు గొలుసుతో కనిపించారు. పాత ఫొటోలను గమనించగా అతని మెడలో ఎలాంటిగొలుసు కనిపించకపోవడం, చోరీతేదితరువాత అతనిమెడలో గొలుసు ప్రత్యక్షమవ్వడంతో పోలీసులు అనుమానించారు. దుర్గాభవానీని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. కాగా బ్యాంకు మేనేజర్ ఇంట్లో చోరికి పాల్పడింది తానేనని అంగీకరించింది. ఆభరణాలను చోరి చేసి అందులో ఒక హారాన్ని కరిగించి ఉంగరాలు, పులిగోరు గొలుసును లలితా జువెలర్స్‌లో కొనుగోలు చేయడంతోపాటు మరికొన్ని ఆభరణాలను తాకట్టు పెట్టి రూ. 10 లక్షల నగదుగా మార్చుకున్నారు. భర్త చనిపోయిన ఆమె కొద్దికాలంగా జట్టిన పాపారావు అనే దగ్గరి బంధువు (వరుసకు మరిది)తో సహజీవనం చేస్తున్నట్లు అంగీకరించింది. అతనికి బంగారు పులిగోరు గొలుసు, రూ.5లక్షల నగదును అందించారు. ఆమెవద్ద రూ.5లక్షలను పెట్టుకున్నట్లు పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి ఆభరణాలను, నగదును స్వాధీనం చేసుకున్నారు. కాగా కేసులో నిందితులను అరెస్టుచేసిన డిఐ, డిఎస్పై తోపాటు క్రైం సిబ్బందిని ఎసిపి వెంకటరెడ్డి, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డిలు అభినందించారు.

హిందూ స్మశాన వాటికలో అభివృద్ధి పనులకు శ్రీకారం

చాంద్రాయణగుట్ట, జనవరి 30, ప్రభాతవార్త:
చాంద్రాయణగుట్ట నల్లవాగు హిందూస్మశానవాటికలో పలు అభివృద్ధి పనులను చాంద్రాయణగుట్ట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బోయ నగేష్, సీనియర్ నేత కాశమోని శ్యామ్‌రావు ముదిరాజ్‌లు కలిసి శుక్రవారం ప్రారంభించారు. ప్రహరీపై, బావిపై ఇనుప జాలీ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మశాన వాటిక అభివృద్ధికి తగిన నిధులు మంజూరు చేసిన జీహెచ్ఎంసి అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బ్యాగరి సంఘం అధ్యక్షులు సాయినాథ్, ప్రధాన కార్యదర్శి వీరేందర్, జయలక్ష్మి, అమర్ కుమార్, సత్యమ్మ, ప్రదీప్ కుమార్, సురేందర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య మిత్రాలను ఆరోగ్యశ్రీ ట్రస్టు ఉద్యోగులుగా గుర్తించాలి

-మంత్రిని కలిసిన ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు గిరి యాదయ్య

చిక్కడపల్లి, జనవరి 30, ప్రభాతవార్త:
భవిష్యత్తులో ఆరోగ్య మిత్రాలను ఆరోగ్యశ్రీ ట్రస్టు ఉద్యోగులుగా గుర్తించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహకు ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గిరియాదయ్య విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు శుక్రవారం మంత్రిని ఆసోసియేషన్ ప్రతినిధులతో కలిసి పెండింగ్‌లో ఉన్న సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు. ఖాళీలన్నిటిని భర్తీ చేయాలని, విధినిర్వహణలో మరణించిన ఆరోగ్యమిత్రలకు రూ.50లక్షల ఎక్స్ గ్రేషియా కల్పించాలని కోరారు. ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్టులో రాజీవ్ ఆరోగ్యశ్రీ విభాగంలో పనిచేస్తున్న ఆరోగ్యమిత్రలు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం మంత్రితో జరిపిన చర్చల సందర్భంగా మంత్రి ఇచ్చిన హామీ ప్రకారం ఆరోగ్యమిత్రాలకు డిఈఓ పోస్టుకు క్యాడర్ స్ట్రెంత్ కల్పిస్తూ ఆర్థిక శాఖలో అప్రూవల్ చేయించడం, అలాగే ఎనిమిది గంటల పని విధానం, ఆరోగ్యమిత్రలకు సాధారణ సెలవులు కూడా మంజూరు చేయడానికి కృషి చేసిన మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుమార్, ఉపాధ్యక్షులు సుమన్, రాష్ట్ర కమిటీ సభ్యులు కిషోర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రత్నం, నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగరాజు పాల్గొనడం జరిగింది.

నృత్య సంగీత కార్యక్రమాలు

చిక్కడపల్లి, జనవరి 30, ప్రభాతవార్త:
కనకదుర్గ నృత్య విభావరీ డైరెక్టర్ నిర్మల ప్రభాకర్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నటరాజ స్వామికి, సరస్వతి దేవికి, లక్ష్మీదేవికి శాస్త్రోక్తంగా, వారి శిష్యులతో కలిసి పూజలు నిర్వహించారు. అనంతరం నృత్యప్రదర్శన చేసారు. గణపతిప్రార్థన, సరస్వతి ప్రార్థన, కృష్ణాష్టకం, వర్ణం, స్వరజతి, తిల్లానాలు లయబద్ధంగా ప్రదర్శించారు. ఇందులో హారిక సంహిత, సహస్ర, పూర్వ, ధీశ సర్వ, జుతార్షి శ్రావణి, ఆద్యారెడ్డి, రియా, భూరిక్ష, కనిష్క, చిన్ని, దీక్ష, కౌశిక్, త్రిశ, రితిక, ధనవిన, నక్షత్ర పాల్గొన్నారు. గాత్ర సహకారం వెంపటి శ్రీవల్లిశర్మ అందించగా శ్రీధరాచార్య మృదంగంపై వాద్య సహకారాన్ని అందించారు.

ప్రభుత్వం ప్రకటించిన రూ. 2 కోట్ల కార్పొరేటర్ బడ్జెట్‌ను వెంటనే విడుదల చేయాలి

చిక్కడపల్లి, జనవరి 30, ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2 కోట్ల కార్పొరేటర్ బడ్జెట్‌ను వెంటనే విడుదలచేసి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ కోరారు. ఈమేరకు శుక్రవారం కవాడిగుడా సర్కిల్15 డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ ఆర్. పుష్పలత ను కలిసి డివిజన్ అభివృద్ధిపై కీలక చర్చ లు జరిపారు. కేటాయించిన నిధులతో పనుల కోసం తక్షణమే టెండర్లు పిలిచి, ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు చేయాలని కోరగా నిధుల మంజూరు పనుల వేగవంతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్‌కు సిట్‌నోటీలు జారీ చేయడం సరైంది కాదు : లింగాని ప్రసన్న

అడ్డగుట్ట, జనవరి 30, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్‌కు సిట్ నోటీస్‌లు ఇచ్చినందుకు నిరసనగా గురువారంరాత్రి అడ్డగుట్ట చౌరస్తాలో కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కేసిఆర్‌కు జారీచేసిన నోటీసులపై తీవ్రంగా ఖండిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నక్క మధు, లింగాని శ్రీనివాస్, వసంత, శ్రీనివాస్‌గౌడ్, మహ్మద్, మల్లేశ్, శివశంకర్, రామప్ప, దేవయ్య, రవి, గోపి, రామస్వామి, అమర్, మహేందర్ పాల్గొన్నారు.

కేశవగిరిపై ఆలయాల అభివృద్ధి కోసం మంత్రి పొన్నంకు వినతి

చాంద్రాయణగుట్ట, జనవరి 30, ప్రభాతవార్త:
పాతబస్తీలో చారిత్రక ప్రసిద్ధిగాంచిన కేశవగిరిపై వెలసిన స్వయంభుః శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానం, శ్రీ శివాలయంల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మజ్లిస్ పార్టీ సీనియర్ నేత కె.నాగరాజు శుక్రవారం జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేశారు. మం త్రికి ఆలయాల చరిత్రను, అక్కడి సమస్యలను వివరించారు. ప్రధానంగా ప్రార్థనామందిరం, ఆలయం బయటరోడ్డు, గ్రానైట్, టైల్స్ నిర్మాణం, మెట్ల మార్గానికి మరమ్మతులు, ఆలయాల నీటి అవసరాల కోసం బోరింగ్ తదితరాలను మంజూరు చేయాలని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు నాగరాజు పేర్కొన్నారు.

మానవ తప్పిదాలతోనే విద్యుత్ ప్రమాదాలు

-తెలంగాణ విద్యుత్ ప్రధాన తనిఖీ అధికారి కే.నందకుమార్

హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:
ఇటీవల మానవతప్పిదాలతోనే విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని, బిల్డింగ్ యజమానులు, కాంట్రాక్టర్లు విద్యుత్ పనులను నాణ్యతగా చేయాలని అప్పుడే ప్రమాదాలు తగ్గుతాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన విద్యుత్ తనిఖీ (సిఈఐజి) అధికారి కె.నందకుమార్ ఆన్నారు.ఈమేరకు శుక్రవారం తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్12వ వార్షికోత్సవ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై 2026 క్యాలెండర్, డైరీని ఆవిష్కరించి మాట్లాడారు. విద్యుత్ ప్రమాణాలు జరగకుండా ఉండాలంటే నాణ్యమైన విద్యుత్ పరికరాలనే వాడాలని సూచించారు. అలాగే విద్యుత్‌సరఫరాలో లోపాలను గుర్తించకపోవడం, ఫైర్ ఆడిట్ నిర్వహించకపోవడం, ఫైర్ ఎక్స్టింగ్విషర్ల వంటి పరికరాలు ఏర్పాటు చేయకపోవడంతో మంటలు అదుపు చేయడంలో అలస్యమై ఆస్తినష్టం వాటిల్లుతోందన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు జిసి.రెడ్డి మాట్లాడుతు సంఘటితంగా ఉన్నప్పుడే సమస్యలను పరిష్కరించు కోగలుగుతామని అన్నారు. ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు మాజీ సభ్యుడు నక్క యాదగిరి మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నాణ్యమైన విద్యుత్ పరికరాలను వాడాలని అదేవిధంగా అసోసియేషన్ ఐక్యత ఉన్నప్పుడే సమస్యకు పరిష్కారంమార్గం దొరుకుతుందన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు ఏర్తింగ్ పటిష్టంగా ఏర్పాటు చేసుకోవాలని, ఎర్తింగ్ విషయంలో నిర్లక్ష్యం చేస్తే తగినమూల్యం చెల్లించాల్సి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర సంయుక్తకార్యదర్శి నామిని వెంకటేష్ నేత, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. మహేందర్. వి.పెద్ద పుల్లారావు, మస్తాన్,శ్రీను, ప్రేమ్, రాష్ట్ర నాయకులు కె. శ్రీనివాస్, ఎం వెంకటేష్. రాజు మహారాజ్, కనుకాచారి, రమణారెడ్డి, వెంకట్ రెడ్డి, చిన్న పుల్లారావు, ప్రదీప్ రెడ్డి, బాల్ రెడ్డి, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం

-పాపన్నపేట సర్పంచి పావనిరేందర్‌గౌడ్

పాపన్నపేట, జనవరి 30, ప్రభాతవార్త:
సిఎం రిలీఫ్ ఫండ్ పేదప్రజలకు వరంలాంటిదని పాపన్నపేట సర్పంచి పావనిరేందర్‌గౌడ్ అన్నారు. మెదక్ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం పాపన

మున్సిపల్ కమిషన్ అశిత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రంజాన్ మాసంలో ఇబ్బందులు లేకుండా చూడాలి

సిద్దిపేట అర్బన్, జనవరి 30, ప్రభాతవార్త : వచ్చే నెలలలో ప్రారంభం కానున్న పవిత్ర రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేయాలని బిఆర్ఎస్ నాయకులు అబ్దుల్ మోయిజ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అశిత్‌కుమార్‌కు ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రంజాన్ సందర్భంగా ముస్లింగ్రేవ్ యార్డ్, ఖబ్రాస్తాన్‌లు, మసీద్‌ల వద్ద శానిటేషన్ పనులు వేగవంతం చేయడంతో పాటు లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సయ్యద్ తాజిమ్, ఫయాజ్‌ఖాన్, సమీర్ పాల్గొన్నారు.

అంబులెన్స్ ప్రజలకు అందుబాటులో ఉండాలి

అంబులెన్స్ తనిఖీ చేస్తున్న ఫయాజ్

చిన్నకోడూరు, జనవరి 30, ప్రభాతవార్త : ప్రజలకు ఎల్లప్పుడూ 108 అందుబాటులో ఉండాలని అత్యవసర సమయంలో స్పందించాలని తెలంగాణ ప్రభుత్వ ఆసుపత్రి ఆడిట్ విభాగం ఫయాజ్ అన్నారు. చిన్నకోడూరులోని 108 అంబులెన్స్‌ను ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్‌ను పరిశీలించారు. 108 వైద్య సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. గర్భిణీ స్త్రీలను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడానికి అంబులెన్స్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట మెడక్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సంపత్, ఈఎంటి రాజిరెడ్డి, పైలెల్ రవీందర్, రుణలు ఉన్నారు.

వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం మండల కార్యవర్గం

నూతన కార్యవర్గం

అక్కన్నపేట, జనవరి 30, ప్రభాతవార్త: వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవాధ్యక్షుడిగా శివశ్రీసాయం శ్రీశైలం, అధ్యక్షులుగా పెనాల మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా సాయం రాజన్న, సహాయ కార్యదర్శిగా కాసర్ల కొత్తకొండ, కోశాధికారిగా ధూపం శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కాసర్ల బాలరాజులను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా ధూపం సాంబయ్య, కాసర్ల శివసాయి, కాసర్ల భువన్,సూరం భాస్కర్,బెడిగే బాబురాజు,సాయం బాలరాజు, కాసర్ల వంశీ, సాయం సంతోష్‌కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మిరుదొడ్డిలో వాలీబాల్ టోర్నమెంట్

మాట్లాడుతున్న నిర్వాహకులు

మిరుదొడ్డి, జనవరి 30, ప్రభాతవార్త : ఉమ్మడి జిల్లాస్థాయి ఇన్విటేషన్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు మంజీరా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు గొట్టం బైరయ్య, ఎఎంసి వైస్ చైర్మన్ చెన్నైయి భూపాల్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బోయిని శ్రీనివాస్, క్రీడా కార్యదర్శి చెన్నైయి లచ్చగౌడ్ తెలిపారు. శుక్రవారం వారు మిరుదొడ్డిలో విలేకరులతో మాట్లాడారు. ఫిబ్రవరి 7,8వ తేదీలలో రెండు రోజుల పాటు మిరుదొడ్డిలోని హైస్కూల్‌లో టోర్నమెంటు నిర్వహించడం జరుగుతుందన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొనడానికి ఏంట్రీ ఫీ రూ.500 చెల్లించాలన్నారు. ఏ ఊరి క్రీడాకారుడు ఆ ఊరి టీంలోనే ఆడాలని, ఆధార్ కార్డు తప్పక చూపాలన్నారు. సమయానికి రాని టీం క్రాస్ చేయడం జరుగుతుందన్నారు. జట్ల నమోదు ఫిబ్రవరి 6న సాయంత్రం 5 గంటల లోపు నమోదు చేసుకోవాలన్నారు. క్రీడాకారులకు భోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు. దూర ప్రాంత క్రీడాకారులకు వసతి కల్పించనున్నట్లు తెలిపారు. టీం ఏంట్రీలకు, పూర్తి వివరాలకు తోట వెంకటరెడ్డి 9908693599, చెన్నైయి లచ్చగౌడ్ 9666354335, ధర్మారం దశరథం 9573595585,అందె రామచంద్రం 9989379937 నంబర్లను సంప్రదించాలన్నారు. సమావేశంలో అందె రామచంద్రం, సతీష్‌గౌడ్, ప్రశాంత్, నేరండ్ల రాజు, ధర్మారం కుమార్, మొగుళ్ల ఐలయ్య, గంజి కొండల్‌రెడ్డి, ఎర్రోళ్ల హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : సిఐ

గజ్వేల్ టౌన్, జనవరి 30 (ప్రభాతవార్త): రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి అన్నారు. శుక్రవారం వర్గల్ మండలం గోవిందాపూర్ గ్రామంలో ఎన్ఎస్ఎస్ క్యాంపు విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ రోడ్డు,ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం

తొగుట, జనవరి 30, ప్రభాతవార్త : మండల స్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన జట్లకు ఎంపిడివో నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్‌రెడ్డి(అమర్) చేతుల మీదుగా సిఎం కప్పు బహుమతులు అందించారు. వాలీబాల్ అండర్-18 కేటగిరీలో పురుషుల విభాగంలో ఫస్ట్ పేజ్ వెంకటరావుపేట, సెకండ్ ప్లేస్ గుడికందుల, మహిళల విభాగంలో ఫస్ట్ ప్లేస్ వెంకటరావుపేట, సెకండ్ ప్లేస్ తొగుట వాలీబాల్ ఓపెన్ కేటగిరీలో పురుషుల విభాగంలో ఫస్ట్ ప్లేస్ వెంకటరావుపేట, సెకండ్ ప్లేస్ గుడికందుల, ఖో-ఖో క్రీడలో మహిళ విభాగంలో ఫస్ట్ ప్లేస్ వెంకటరావుపేట, సెకండ్ ప్లేస్ తొగుట, కబడ్డీ క్రీడ అంశాల్లో పురుషుల విభాగంలో ఫస్ట్ పేజ్ తొగుట, సెకండ్ ప్లేస్ గుడికందుల, మహిళా విభాగంలో ఫస్ట ప్లేస్ వెంకటరావుపేట, సెకండ్ ప్లేస్ తొగుట క్లస్టర్ గెలుపొందారు.

విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం



సిద్దిపేటలో గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళుర్పిస్తున్న దృశ్యం

కొమురవెల్లిలో మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

మహాత్మాగాంధీకి ఘన నివాళులు

సిద్దిపేట అర్బన్, జనవరి 30, ప్రభాతవార్త : దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన జాతిపిత మహాత్మాగాంధీని ప్రధాన మంత్రి మోడీ అవమానిస్తున్నారని కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి. ఇమామ్(అత్తు) అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చౌక్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మాగాంధీ ఉపాధి పథకాన్ని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కావాలనే గాంధీ పేరును తొలిగించిందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా తీసివేసి పేద కూలీల పొట్టగొట్టడమే మోడీ పనిగా పెట్టుకున్నారని తెలిపారు. మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్న వీబీజీ రాంజీ చట్టం రద్దయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గ్యాదరి మధు, గాయాజుద్దీన్, హర్షద్, విజయ్, సతీష్, డానియల్ తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లిలో...

జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాలమేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, కనకరాజు, నరసింహులు గౌడ్, లింగం, శ్రీనివాస్, ఎల్లయ్యయాదవ్, రాజు, శేషు, కిరణ్, ప్రభాకర్, సురేష్, రవి, బాల్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

బెజ్జంకిలో...

మండల కేంద్రంలోని బెజ్జంకిలో మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాయకులు అక్కరవేణి పోచయ్య, కర్రావుల సందీప్, రావుల నర్సయ్య, ఐలేని శ్రీనివాస్‌రెడ్డి, లింగాల శ్రీనివాస్, రొడ్డ మల్లేశం, ఐలయ్య, బండి వేణు, నర్సింగం, రమేష్, చంద్రం, కిషన్, రమేష్, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

తొగుటలో...

మండల కేంద్రంలో మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి ఎఎంసి చైర్మన్ చెరుకు విజయ్‌రెడ్డి(అమర్) పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాగాల శోభ కొండల్‌రెడ్డి, ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అమర్ భరత్‌తేజ, ప్రజాప్రతినిధులు, నాయకులు అక్కం స్వామి, రవీందర్, గొడుగు జయమ్మ, బండారి తిరుపతి, నరిసింహులు, రామస్వామి, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

జోరుగా నామినేషన్ల పర్వం...

జహీరాబాద్ మున్సిపాలిటీకి 326

జహీరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త: మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని చివరి రోజు, మూడవ రోజైన శుక్రవారం పెద్దఎత్తున అభ్యర్థులు తమ నామినేషన్‌లను దాఖలు చేశారు. 37 వార్డులకు 326 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ జైత్రాం తెలిపారు. కాంగ్రెస్ నుంచి 126, బిఆర్ఎస్ నుంచి 84, బిజెపి నుంచి 42, ఎంఐఎం నుంచి 20, సిపిఎం నుంచి 3, సిపిఐ నుంచి 1, ఇండిపెంట్లుగా 43 నామినేషన్లు దాఖలు చేశారు. శుక్రవారం ఒక్కరోజే 250 నామినేషన్లు వచ్చినట్లు అధికారి పేర్కొన్నారు. ధాఖలైన నామినేషన్లను శనివారం స్క్రూట్నీ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 2వరకు నామినేషన్‌ల ఉపసంహరణ ఉంటుందన్నారు. 30వ తేదీన పోటీల్లో ఉన్న అభ్యర్థుల వివరాలు ప్రకటిస్తామని జైత్రాం పేర్కొన్నారు.

కోహీర్ మున్సిపాలిటీకి 126 నామినేషన్లు...

నూతనంగా ఏర్పడిన కోహీర్ మున్సిపాలిటీలో 16 వార్డులు ఉండగా 126 నామినేషన్లు వచ్చినట్లు మున్సిపల్ కమీషనర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ నుంచి 43, బిఆర్ఎస్ నుంచి 41, బిజెపి నుంచి 5, ఎంఐఎం నుంచి 12, నామినేషన్లు వచ్చాయి. ఇండిపెండెంట్‌లతో కలిపితే126నామినేషన్లు వచ్చాయన్నారు. చివరి రోజు శుక్రవారం 105 నామినేషన్లు వచ్చాయన్నారు.

నర్సాపూర్‌లో 138 నామినేషన్లు

చివరి రోజు దాఖలైన 86..

నర్సాపూర్, జనవరి 30, ప్రభాతవార్త: నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికలు పురస్కరించుకొని నర్సాపూర్ మునిసిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా చివరి రోజు శుక్రవారం 86 నామినేషన్‌లు దాఖలయ్యాయని మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికలకు చివరి రోజు దాఖలైన 86 నామినేషన్లలో బిజెపి తరుపున 22 నామినేషన్లు దాఖలు కాగా టిఆర్ఎస్ పార్టీ తరుపున 20, కాంగ్రెస్ పార్టీ తరుపున 26, బిఎస్పి తరుపున 2, ఏఐఎంఐఎం పార్టీ తరుపున 1, ఇతరులు 3 నామినేషన్లు కాగా ఆధార్ పార్టీ తరపున 2, జన సేన పార్టీ తరపున 1, నామినేషన్లు దాఖలు చేయగా ఇండిపెండెంట్ అభ్యర్థులు 12 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు చివరి రోజు దాఖలైన నామినేషన్లు 86 కలిపి మూడు రోజుల పాటు దాఖలైన నామినేషన్లు కలుపుకొని మొత్తం 138 మంది అభ్యర్థులు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు. స్వతంత్ర్య అభ్యర్థులు, ఇతరులు నామినేషన్లు దాఖలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీ రామ్‌చరణ్ రెడ్డి తెలిపారు.

ఖేడ్‌లో చివరిరోజు 91 నామినేషన్ దాఖలు...

నారాయణఖేడ్, జనవరి 30 ప్రభాతవార్త

నారాయణఖేడ్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 15 వార్డుల్లో పోటీ చేసే అభ్యర్థులు మూడవరోజు శుక్రవారం వివిధ పార్టీలకు చెందిన 153 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారని మునిసిపల్ కమిషనర్ జగ్జీవన్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుండి 80 మంది, బీఆర్ఎస్ పార్టీ నుండి 36 మంది, బీజేపీ నుండి 25 మంది, ఏఐఎంఐ నుంచి 4గురు, స్వతంత్ర అభ్యర్థులు 5 గురు అదర్స్ 2 బిఎస్పి నుంచి 1 నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద నారాయణఖేడ్ డిఎస్పి వెంకట్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రావుల శ్రీశైలం ,దుర్గారెడ్డి పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా వార్డుల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేసినట్టు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ తెలిపారు.ఎన్నికల్లో భాగంగా వార్తల నిమిత్తం ప్రత్యేకంగా మీడియా పాయింట్ సైతం ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. మొదటిరోజు పది మంది నామినేషన్ వేయగా, రెండవ రోజు 52 మంది నామినేషన్ దాఖలు చేసినట్లు అధికారి వెల్లడించారు.మొత్తం అన్ని పార్టీలతో కలిపి నారాయణఖేడ్ 15 వార్డులకు గాను 153 మంది నామినేషన్ దాఖలు చేశారని ఆయన తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా హెల్ప్ డెస్కును ఏర్పాటు చేశారు.



మాట్లాడుతున్న పిఒ నిర్మలరెడ్డి

లెప్రసి ఒక సాధారణమైన వ్యాధి

ప్రోగ్రాం అధికారి నిర్మలరెడ్డి

కొండపాక, జనవరి 30, ప్రభాతవార్త : లెప్రసీ లెప్రే అనే మైక్రో బ్యాక్టీరియా వల్ల వచ్చే అతి సాధారణ వ్యాధి అని జిల్లా లెప్రెసీ అధికారిని డాక్టర్ నిర్మలరెడ్డి అన్నారు. శుక్రవారం దుద్దెడలో సర్పంచ్ మిద్దె శివకుమార్ అధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ధన్‌రాజు అదేశాల మేరకు గాంధీజీ వర్ధంతి సందర్భంగా లెప్రెసి వ్యాధిపై అవగహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ లెప్రెసీ వ్యాధి పాపం వల్లనో శాపం వల్లనో వచ్చే వ్యాధికాదని ఇది బ్యాక్టిరీయా సోకడంతో వస్తుంద న్నారు. జనవరి 30 నుండి ఫిబ్రవరి 13వరకు లెప్రెసీపై అవగహన కార్య క్రమాలు నిర్వహించడం జుగుతుందని తెలిపారు. మైక్రో బ్యాక్టిరీయా లెప్రే అనే సూక్ష్మ క్రిమివల్ల వస్తుందన్నారు.ఇది అతిసాధారణమైన అంటువ్యాధి అన్నారు. లెప్రసీ ఎండిటి చికిత్స ద్వారా ఇది పూర్తగా నయం అవుతుందని తెలిపారు. ఎవరికైనా శరీరంపైన రాగి వర్ణం కలిగిన మచ్చలుండి స్వర్శ కోల్పోతే, కాళ్లు, చేతులు, తిమ్మిర్లు మొద్దుబారినట్లుగా ఉండడం పటుత్వం కోల్పోయినట్లుండడం, మోకాళ్లపై బొడిపెలు రావడం, దీర్ఘకాలిక మానని పుండు, కనుబొమ్మల వద్ద వెంట్రుకలు రాలిపోవడం, కళ్లు ఎర్రబారడం, ముక్కునుండి రక్తం కారడం వంటి లక్షణాలు ఎవరికైనా ఉన్నట్లయితే సమీప పిహెచ్‌సిలో, లేదా అరోగ్య కార్యకర్త, లేదా అశావర్కర్‌ను సంప్రదించాలని సూచించారు. వ్యాధిని నిర్ధారించుకొని చికిత్స తీసుకొవాలన్నారు. ఈ వ్యాధి భారినపడిన వారిపై వివక్ష చూపకుడదన్నారు. కార్యక్రమంలో కొండపాక పిహెచ్‌సి డాక్టర్ శ్రీధర్, డిపి ఎంఒలు లక్ష్మణ్, జయకర్, రవీందర్, జయమ్మ, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్ఎంలు, అశా వర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతో కుష్టు వ్యాధి నివారణ

మెదక్, జనవరి 30,ప్రభాతవార్త: అవగాహన పెంచుకోవడం ద్వారా కుష్టు వ్యాధిని నివారించవచ్చని జిల్లా కుష్టువ్యాధి అధికారి శంకర్ రాథోడ్ అన్నారు. మండల కేంద్రమైన చిన్నశంకరంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కుష్టువ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధి లక్షణాలు ఉన్నట్లు అనుమానం వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. కుష్టువ్యాది ఉంటే భయపడాల్సిన అవసరం లేదని చికిత్స ద్వారా కోలుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శశిధర్, అధ్యాపకులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

సత్యసాయిలో 170 మందికి ఉచితంగా గుండె పరీక్షలు

కొండపాక, జనవరి 30, ప్రభాతవార్త : కొండపాక శివారులోని శ్రీ సత్య సాయి సంజీవని అసుపత్రిలో శుక్రవారం చిన్నపిల్లలకు శ్రీమాధవనంద సాయి అధ్వర్యంలో ఉచితంగా గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్‌డి కాంచన గుండె జబ్బులు ఉన్నట్లు గుర్తించిన 170పై చిలుకు పిలల్లకు 2డి ఈకో, ఎక్స్‌రేలు తీసి అన్ని రకాల పరీక్షాలు నిర్వహించారు. కార్డియాలజిస్టుతో సంప్రదించి వ్యాధిని నిర్ధారించారు. చికిత్సకు సిద్దంగా ఉన్న పిల్లలు అపరేషన్‌కు రావాలని సూచించారు.

విద్యార్థులకు సన్మానం

మెదక్, జనవరి 30, ప్రభాతవార్త: మండల కేంద్రమైన చిన్నశంకరంపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం సిఎం కప్ మండల స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించగా బాలికల విభాగంలో గజగట్లపల్లికి చెందిన బాలికలు మొదటి స్థానంలో విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా సర్పంచి నాగభూషణం, పాలకవర్గ సభ్యులు బాలికలను ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

మాట్లాడుతున్న డాక్టర్ దేశబోయిని నర్సింహులు

విద్యార్థులు సమాజ సేవలో ముందుండాలి

-డాక్టర్ దేశబోయిని నర్సింహులు

వర్గల్, జనవరి 30 (ప్రభాతవార్త): విద్యార్థుల జీవిత లక్ష్యం మార్కుల సాధన కాకుండా సామాజిక స్పృహ విద్యలో భాగమని గుర్తించి సమాజ సేవలో ముందుండాలని జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిని నర్సింహులు అన్నారు. వర్గల్ మండలం రాంసాగర్‌పల్లి గ్రామంలో గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శిబిరానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా దేశబోయిని నర్సింహులు మాట్లాడుతూ మా కోసం కాదు, మీ కోసం మేము అనే ఎన్ఎస్ఎస్ నినాదంద్వారా గ్రామీణ ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యలపై అవగాహన కల్పించే అవకాశం లభిస్తుందన్నారు. యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా మంచి మార్గంలో నడిచి తమ ఆశయాలను సాధించి తల్లిదండ్రులకు గౌరవం తీసుకురావాలని సూచించారు. అలాగే బాలల హక్కులు, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగరాజు, ఉపసర్పంచ్ ప్రదీప్‌గౌడ్, వార్డు సభ్యులు రవీందర్, శ్రీహరి, ప్రోగ్రాం ఆఫీసర్లు పెద్దరాజు, మహేందర్, రామచంద్రం, శివ, గ్రామ యువకులు ప్రశాంత్, రాములు, సత్యం, వాలంటీర్లు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మక్క-సారమ్మ జాతరకు ఆర్థిక సహాయం అందజేత

చిన్నకోడూరు, జనవరి 30, ప్రభాతవార్త: మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న సమ్మక్క, సారక్క జాతర సందర్భంగా వంగ రాజేశ్వర్‌రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయాన్ని వంగ రాజేశ్వర్‌రెడ్డి పక్షాన అల్లీపూర్ సర్పంచ్ కుంబాల మణెమ్మ (చంద్రశేఖర్) జాతర నిర్వాహకులకు అందజేశారు. జాతర విజయవంతంగా నిర్వహించడానికి రూ.10వేల ఆర్థికసహాయాన్ని అందించిన వంగ రాజేశ్వర్ రెడ్డికి నిర్వాహకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గొల్లపల్లి లచ్చయ్య, మాజీ ఎఎంసిడైరెక్టర్ ఎర్రవెల్లి ముత్తయ్య, రాజు, మూర్తి పర్శరాములు, అనిల్, వార్డుసభ్యులు అంజనేయులు, నవీన్, బాబు, శ్రీకాంత్, కమలాకర్, ఐలయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సమ్మక్క-సారక్క దేవాలయం వద్ద అన్నదాన వితరణ

కొమురవెల్లి, జనవరి 30, ప్రభాతవార్త :

మండల పరిధిలోని రాజీవ్ రహదారి సమీపంలో ప్రసిద్ధ సమ్మక్క-సారక్క దేవాలయం వద్ద శుక్రవారం కొమురవెల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మక్క-సారమ్మ దేవాలయంలో భక్తులు, ఆర్యవైశ్యులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి మొక్కులు చెల్లిం చుకున్నారు. కార్యక్రమంలో కొమురవెల్లి ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల కెనాల్ నుంచి నీటి విడుదల పట్ల హర్షం

-మంత్రి ఉత్తంకు కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

గజ్వేల్, జనవరి 30 (ప్రభాతవార్త): రైతుల పంటపొలాలు ఎండిపోకుండా కొడకండ్ల కెనాల్ నుండి నీటిని విడుదల చేయడం పట్ల మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డికి గజ్వేల్ మాజీఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డిలు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం గజ్వేల్ మండల పరిధిలోని కొడకండ్ల గ్రామ శివారులో ఉన్న కెనాల్ వద్ద నీటి విడుదల కోసం మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి సంబంధిత ఇరిగేషన్ శాఖ ఇఎన్‌సి శివచరణ్‌తేజకు ఆదేశాలు ఇవ్వడంతో నీటిని విడుదల చేశారు. దీంతో కొడకండ్ల కెనాల్ వద్ద పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ రబీ సాగు పూర్తయ్యే వరకు నీటిని వృధా చేయకుండా పంట పొలాలకు మాత్రమే వినియోగించుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

చేబర్తిలో మహాత్మగాంధీకి ఘన నివాళి

మర్కుక్, జనవరి 30 (ప్రభాతవార్త): మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో శుక్రవారం మహాత్మగాంధీ వర్ధంతిని సర్పంచ్ ర్యాకం యాదగిరి, బిఆర్ఎస్ నాయకులు బబ్బూరి రాందాస్‌గౌడ్, సారథి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్‌గుప్త ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీకాంత్, వార్డు సభ్యులు, మాజీ ఉపసర్పంచ్ స్వామి, సీనియర్ నాయకులు నయీం పరీఫ్, సంజీవ్, జాలని యాదగిరి, చిన్నికృష్ణ, గుడాల నరేష్, కొత్త శ్రీనివాస్, కొంతం యాదగిరి, కరుణాకర్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ ర్యాకం యాదగిరి

కెసిఆర్‌కు సిట్ నోటీసుల జారీపై నిరసనలు

సిద్దిపేట అర్బన్/చిన్నకోడూరు/నంగునూర్, జనవరి 30, ప్రభాతవార్త: మాజీ సిఎం కెసిఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడంతో సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూర్, చిన్నకోడూరు, నారాయణ రావుపేట మండలాల్లో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు ఆందోళనలు నిర్వహించారు. నంగునూర్ మండల పరిధిలోని రాంపూర్ క్రాస్‌వద్ద సిద్దిపేట వరంగల్ జాతీయ రహదారిపై బైటాయించి ఆందోళన చేపట్టారు. అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. చిన్నకోడూరులోని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సిట్ నోటీసుపై నిరసన వ్యక్తం చేశారు.అనంతరం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిప

శ్రీశైలానికి శివస్వాముల పాదయాత్ర

మనూర్, జనవరి 30, ప్రభాతవార్త:
ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లాలో భ్రమరాంబ సమేతంగా కొలువున్న శ్రీ మల్లికార్జునస్వామిని దర్శించుకునేందుకు శుక్రవారం మండల కేంద్రమైన మనూర్‌తోపాటు మండలపరిధిలోని బాదల్‌గావ్, దోసపల్లి, బోరంచ తదితర గ్రామాల నుంచి శివస్వాములు తమతమ గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించి పాదయాత్రగా శివయ్యస్వామిని స్మరిస్తూ తరలివెళ్లారు. శివస్వాములు గత 20సంవత్సరాలుగా శ్రీశైలానికి పాదయాత్రగా చేరుకుని స్వామివారిని దర్శించుకుటూ వస్తున్నామని గురు స్వాములు వెంకటరామిరెడ్డి, డాక్టర్ అమృత్‌లు తెలిపారు.

నేటి నుంచి మల్లన్న జాతర

-ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్ పుష్పనగేష్

జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, జనవరి 30, ప్రభాతవార్త:
ఈ నెల 31వ తారీఖున రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలోని మందుముల శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామి ఆలయంలో స్వామివారి కళ్యాణోత్సవం, మల్లన్నజాతర ప్రారంభం కానున్నందున శుక్రవారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ జాతర ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఆలూరి గోపాల్, కృష్ణ, యలవర్తి మల్లేశ్, ఆలూరి గోవింద్, కరికే నర్సింహా, కారికే నర్సింహాదాస్, కరికే అశోక్, కరికే కుమార్, ఆలూరి లక్ష్మీనారాయణ, ఒగ్గు రవి, కాశాల ఐలేష్, కాశాల వీరేశం పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

సిఎం కప్ క్రీడలను ప్రారంభిస్తున్న దృశ్యం

మునిపల్లి, జనవరి 30, ప్రభాతవార్త:
క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయని మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మునిపల్లి మండలం తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో మండల్ లెవెల్ సిఎం కప్‌లో భాగంగా వాలీబాల్, ఫుట్‌బాల్, యోగా, ఖోఖో క్రీడాకార్యక్రమాలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిడివో అంజయ్య, మండల విద్యాధికారి భీమ్‌సింగ్, కంకోల్ కాంప్లెక్స్ హెచ్ఎం తుకారాం, ఉపసర్పంచి రాజనర్సింహ, పిఈటి సుధాకర్‌రెడ్డి, పిడి రాజశేఖర్, ఉపాధ్యాయులు చెన్నవీరయ్య, లక్ష్మణ్‌గౌడ్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ నాయకులు

-పార్టీ కండువాలు కప్పిన ఎమ్మెల్యే మాణిక్‌రావు

బిఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ నాయకులు

జహీరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:
పట్టణంలోని 23వ వతన్ భాగ్ వార్డుకు చెందిన ముస్లిం మైనార్టీ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. బిఆర్ఎస్‌లో చేరినవారిలో మాజీ కౌన్సిలర్ మేరాజ్ ఉన్నాసాబేగం, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు అక్బర్, మోయిన్‌లతోపాటు పలువురు మహిళా నాయకులు బిఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీమున్సిపల్ చైర్మన్ తంజీం, నాయకులు నామ రవికిరణ్, మాజీ పట్టణ అధ్యక్షులు మోహియుద్దీన్‌లు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

-విజేతలకు ట్రోఫీ బహూకరణ

విజేతలకు ట్రోఫీని అందచేస్తున్న అధికారులు, నాయకులు

అల్లాదుర్గం, జనవరి 30, ప్రభాతవార్త:
క్రీడల్లో యువత రాణించాల్సిన అవసరం ఉందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వాలీబాల్ క్రీడను ఉదయం వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మీశేషారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వేదప్రకాష్‌రెడ్డి, తహసీల్దార్ మల్లయ్య, ఎంఈఓ లక్ష్మణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిచ్చయ్య, ఉపాధ్యాయులు, మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్, ఉపసర్పంచి పాండు, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ జైపాల్, శ్రీకాంత్, క్రీడాకారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వార్డులో ఉన్న సమస్యలను తీరుస్తా

సదాశివపేట, జనవరి 30, ప్రభాతవార్త:
మా సేవలను గుర్తించి పార్టీ అధినాయకత్వం నాకు 26వ వార్డు నుండి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిందని మాజీ మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజు పాటిల్ అన్నారు. ముందుగా నామినేషన్ పత్రాలతో స్థానిక బసవేశ్వర మందిరంలో పూజలు జరిపి అభిమానులు కార్యకర్తలతో కలిసి నామినేషన్ వేశారు. కార్యక్రమానికి మునిసిపల్ ఎన్నికల అబ్జర్వర్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతితోపాటు బిఆర్ఎస్ నాయకులు సపాన్‌దేవ్, చింత సాయినాథ్, ఆత్మకూరు నాగేష్, శివరాజ్‌పాటిల్, అమరేందర్‌రెడ్డి గంధిగ రాజు, జయప్రకాష్, వాసు, వైద్యనాథ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేసిన గుండు రవి

సదాశివపేట, జనవరి 30, ప్రభాతవార్త:
ఆరవ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్ రాకపోవడంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేశానని మాజీ కౌన్సిలర్ గుండు రవి అన్నారు. పార్టీ మారకుండా ప్రతిపక్షంలో ఉండి కూడా కాలనీకి అవసరమైన ముఖ్యమైన పనులు చేశానని, అయినా నా సేవలు గుర్తించక పార్టీ నాకు టికెట్ ఇవ్వలేదని, అభిమానుల కోరికమేరకు నేను ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేశానని ఆయన అన్నారు. భారీసంఖ్యలో అభిమానులు తరలి రాగా ఆయన ఈరోజు నామినేషన్ పత్రాలు అధికారులకు దాఖలుచేశారు.

మున్సిపల్ చైర్మన్ పీఠం బిజెపిదే..

-మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు మద్దతు ఇవ్వండి
-మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు



ర్యాలీలో పాల్గొన్న మెదక్ ఎంపి రఘునందన్‌రావు తదితరులు

నర్సాపూర్, జనవరి 30, ప్రభాతవార్త:
నర్సాపూర్ మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికల్లో బిజెపిపార్టీ బలపరిచిన కౌన్సిల్ కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతు పలికి మున్సిపల్ చైర్మన్ పీఠం బిజెపిపార్టీదేనని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. శుక్రవారం నర్సాపూర్‌లో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ చివరి రోజు అయిన నర్సాపూర్‌లో బిజెపి పార్టీ తరపున పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్లు ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి చైర్మన్ పదవి ప్రజల ఆశీర్వాదంతో దక్కించుకుంటామని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తోని మున్సిపాలిటీల అభివృద్ధి కోసం నిధులు కేటాయించి అభివృద్ధి పనులు ఎన్నో జరుగుతాయని అన్నారు. ఈ మేరకు నర్సాపూర్ మున్సిపల్ అభివృద్ధి చెందాలంటే బిజెపి కౌన్సిలర్లకు మద్దతునిచ్చి గెలిపించాలని ఎంపి రఘునందన్‌రావు అన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్‌యాదవ్, జిల్లా అధ్యక్షులు వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, రాష్ట్ర నాయకులు, బిజెపి జిల్లా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులకు దిశానిర్దేశం..

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, జనవరి 30, ప్రభాతవార్త:
మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు దిశానిర్దేశం చేసి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాల గురించి గతంలో మనం అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి గురించి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాల గురించి ప్రజలకు అర్థం అయ్యేవిధంగా వివరించి చెప్పాలని, నారాయణఖేడ్ మున్సిపాలిటీలో గులాబీజెండా ఎగరడం ఖాయమని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డిలు ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అభ్యర్థులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

ప్రతిభను వెలికి తీసేందుకే క్రీడాపోటీలు..

బహుమతి ప్రదానం చేస్తున్న సర్పంచ్ జంగం రేణుక శ్రీనివాస్

పెద్దశంకరంపేట, జనవరి 30, ప్రభాతవార్త:
గ్రామీణ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా పోటీలు దోహదపడతాయని ఇంఛార్జి తహసీల్దార్ కిషోర్, ఎస్ఐ.ప్రవీణ్‌రెడ్డి, ఎంపిడిఓ క్రాంతికుమార్, సర్పంచి జంగం రేణుకలు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సిఎంకప్ ముగింపు సందర్భంగా కబడ్డీ, వాలీబాల్ తదితరపోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. విద్యార్థులు క్రీడలతోపాటు అన్నిరంగాలలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి జంగం శ్రీనివాస్, ఎంఈఓ వెంకటేశం, హెచ్ఎంఎ రాజప్ప, ఎంపిఓ, ఉపాధ్యాయులు హరీష్, వెంకటేష్, భారతి, రామారావు, నెహ్రూ, నవీన్ తదితరులున్నారు.

ఎడ్లబండిపై వచ్చి నామినేషన్ వేసిన కౌన్సిలర్ అభ్యర్థి

నామినేషన్ వేయడానికి వస్తున్న శ్రీధర్‌గుప్తా, ఆతుల రాజిరెడ్డి తదితరులు

నర్సాపూర్, జనవరి 30, ప్రభాతవార్త:
మున్సిపల్ ఎన్నికల ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల చివరిరోజున నర్సాపూర్ పట్టణంలో, 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థిగా శ్రీధర్‌గుప్తా శుక్రవారం తన నామినేషన్ దాఖలుచేశారు. అయితే, సాధారణ వాహనాల్లోకాకుండా రైతన్నకు వెన్నెముకగానిలిచే ఎద్దులబండిపై నామినేషన్ వేయడానికి రావడం అందరినీ ఆకట్టుకుంది. ఈ వినూత్నమైన ర్యాలీ పట్టణ సమీపంలోని చైతన్యపూర్ కాలనీ నుండి జాతీయ రహదారిపై సాగింది. ర్యాలీలో కాంగ్రెస్‌పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా శ్రీధర్‌గుప్తా, ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డితో కలిసి ఎద్దులబండిపై నిలబడి ప్రజలకు అభివాదం చేశారు. ఈ ఎద్దులబండి రైతన్న గుర్తుగా, సామాన్యుడి ప్రతినిధిగా నేను ప్రజల ముందుకు వస్తున్నానంటూ వినూత్నంగా ప్రచారంచేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అభ్యర్థి శ్రీధర్‌గుప్తా, పార్టీ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు 9వవార్డు మహిళలు, ప్రజలు తదితరులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

11వ వార్డుకు 21 ఏళ్ల యువతి నామినేషన్

నామినేషన్ వేస్తున్న యువతి సునీత

నారాయణఖేడ్, జనవరి 30, ప్రభాతవార్త:
నారాయణఖేడ్ మున్సిపల్‌లో ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఉత్సాహంగా కొనసాగుతుంది. 15వార్డులకు కౌన్సిలర్ అభ్యర్థులు పోటాపోటీగా నామినేషన్లు దాఖలుచేస్తున్నారు. అన్నిపార్టీలు అభ్యర్థులను బరిలోకిదింపి నామినేషన్లు దాఖలుచేస్తున్నారు. నారాయణఖేడ్ మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల సందడి మొదలైంది. అభ్యర్థుల్లో తీవ్రంపోటీ ఉంది. అయినప్పటికీ అర్హత గల అభ్యర్థులంతా ఉత్సాహంగా నామినేషన్ దాఖలుచేయడానికి ముందుకు వస్తున్నారు. 11వవార్డుకు 21ఏళ్ల బండల సునీత అనే యువతి ఇండిపెండెంట్ అభ్యర్థినిగా నామినేషన్ దాఖలుచేయడం విశేషం.

క్రీడల్లో గెలుపోటములు సహజం..

విజేతలైన క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న అధికారులు

పాపన్నపేట, జనవరి 30, ప్రభాతవార్త:
క్రీడల్లో గెలుపోటములు సహజమని పాపన్నపేట తహసీల్దార్ సతీష్, ఎంపిడివో విష్ణువర్ధన్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో రెండు రోజులపాటు జరిగిన సిఎంకప్ క్రీడల ముగింపు సమావేశానికి వారు హాజరైనారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కబడ్డీపోటీల్లో పాపన్నపేట ప్రథమస్థానం దక్కించుకోగా, రెండవస్థానం పొడిచాన్‌పల్లి దక్కించుకుంది. ముగింపు కార్యక్రమంలో పాపన్నపేట సర్పంచి పావనినరేందర్‌గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, పిడిలు రమేష్, నరేష్, మహిపాల్, రూపేంద్ర, రాజేందర్, ప్రభాకర్‌లతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

అధికారులతో సర్పంచుల పరిచయ కార్యక్రమం..

పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న నూతన సర్పంచులు తదితరులు

వెల్దుర్తి, జనవరి 30, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఎంపిడివో కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం అధికారులతో నూతన సర్పంచులు పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులు అధికారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే అధికారులు సర్పంచులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడివో ఉమాదేవి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికోసం సమన్వయంతో కృషిచేస్తామని ఆమె అన్నారు. కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్, ఏవో ఝాన్సీ, అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

రసవత్తరంగా రామాయంపేట మున్సిపల్ పోరు..!

-మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాత్‌రావు



మాజీమంత్రి హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న సుప్రభాతరావు తదితరులు

రామాయంపేట, జనవరి 30, ప్రభాతవార్త:
మున్సిపల్ ఎన్నికల వేళ రామాయంపేట కాంగ్రెస్ పార్టీలో కలకలం రేగింది. టిపిసిసి కార్యదర్శి, నియోజకవర్గ సీనియర్ నాయకులు చౌదరి సుప్రభాతరావు కాంగ్రెస్‌పార్టీకి రాజీనామాచేసి, శుక్రవారం మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. హరీష్‌రావు ఆయనకు గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సుప్రభాతరావు చేరికతో రామాయంపేటలో బిఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూరిందని, రామాయంపేట మున్సిపాలిటీ ఎన్నికలలో బిఆర్ఎస్‌పార్టీ విజయదుందుభి మోగించి, మున్సిపాలిటీపై బిఆర్ఎస్ జెండా ఎగరవేయటం ఖాయం అని అన్నారు. ఆ దిశగా పనిచేయాలని సుప్రభాతరావుకు, హరీష్‌రావు దిశానిర్దేశం చేశారు. సుప్రభాతరావు బిఆర్ఎస్‌పార్టీలో చేరడంలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, స్థానిక మాజీ మున్సిపల్‌చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్‌లు పావులు కదిపారు. సుప్రభాతరావుతో పాటు బిఆర్ఎస్‌పార్టీలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దోమకొండ యాదగిరి, చౌదరి పృథ్వీరావు, దోమకొండ చిన్న(శ్రీనివాస్(జెర్సీ), మర్కు అజేష్, తాటిపల్లి రాంకీ, తాటిపల్లి వంశీలతోపాటు పలువురు చేరారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ బాధే చంద్రం, సీనియర్ నాయకులు పుట్టి యాదగిరి, ఉమామహేశ్వర్, శ్రీకాంత్‌సాగర్, ఎస్‌కె. హైమద్, విద్యాకర్, బాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

కౌన్సిలర్ అభ్యర్థిగా పుట్ట నర్సింగరావు నామినేషన్

నామినేషన్ వేస్తున్న పుట్ట నర్సింగరావు దృశ్యం

గుమ్మడిదల, జనవరి 30, ప్రభాతవార్త:
గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 13వవార్డుకు కాంగ్రెస్‌పార్టీ తరపున మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలుచేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల, పట్టణ నాయకులు, సీనియర్ కార్యకర్తలు, యువనాయకులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో 13వ వార్డులో కాంగ్రెస్‌పార్టీ ఘనవిజయం సాధిస్తుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు బుద్ధిచెప్పాలి

-ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి

ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి

పటాన్‌చెరు, జనవరి 30, ప్రభాతవార్త:
మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి, బిఆర్ఎస్ పార్టీలకు బుద్ధిచెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం సంగారెడ్డిజిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదల, ఇస్నాపూర్, ఇంద్రేశం, జిన్నారం, గడ్డపోతారం మున్సిపాలిటీల్లో బిజెపి అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, బిజెపినేతలు శివారెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, మున్సిపాలిటీ ఇంచార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసమే టిఆర్‌పిలో చేరా..

-లావణ్య నీరుడి శివకుమార్

నామినేషన్ వేస్తున్న దృశ్యం

గుమ్మడిదల, జనవరి 30, ప్రభాతవార్త:
గుమ్మడిదల ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకున్న 2019 సర్పంచి కంటెస్టెడ్ అభ్యర్థి నీరుడి శివకుమార్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్‌పి)లో చేరడం గుమ్మడిదల రాజకీయాల్లో ఉత్సాహాన్ని నింపింది.

గుమ్మడిదల మున్సిపాలిటీ 16వవార్డు నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్ దాఖలు



నామినేషన్ వేస్తున్న మాజీ ఎంపిపి సద్ది ప్రవీణవిజయ్‌భాస్కర్‌రెడ్డి

గుమ్మడిదల, జనవరి 30, ప్రభాతవార్త:
గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు కౌన్సిలర్ పదవికి బిఆర్ఎస్ పార్టీ తరపున సద్ది విజయభాస్కర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. మాజీ మండల అధ్యక్షురాలు, ఎంపిపి సద్ది ప్రవీణ భర్తగా, అలాగే మాజీ వీరభద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా సేవలందించిన సద్ది విజయభాస్కర్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమం శుక్రవారం ఉత్సాహంగా జరిగింది. ఈసందర్భంగా బిఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని తమమద్దతు తెలిపారు.

కుష్ఠు వ్యాధిపై అవగాహన ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

గుమ్మడిదల, జనవరి 30, ప్రభాతవార్త:
జాతీయ లెప్రసీ నిర్మూలన కార్యక్రమంలో గుమ్మడిదల మండల మున్సిపాలిటీ, పరిధిలో కుష్ఠువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా, కుష్ఠువ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కుష్ఠువ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, ప్రారంభదశలో గుర్తిస్తే పూర్తిగా నయం అయ్యే వ్యాధి అనే విషయాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సభా ఆఫ్రీన్, కళ్యాణి, రేవంత్, భాగ్య, ఎఎన్ఎం స్వరూప, శశికళ, మణెమ్మ, వసంత, వసుంధర, ఆశాకార్యకర్తలు స్థానికప్రజలు పాల్గొన్నారు.

శివస్వాములకు మైనార్టీల అన్నదానం...

పెద్దశంకరంపేట, జనవరి 30, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని శివస్వాములకు మైనార్టీ అసోసియేషన్ అధ్వర్యంలో అన్నదానం ఏర్పాటుచేశారు. స్థానిక విఠలేశ్వర మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మురళిపంతులు, గురుస్వాములు భాస్కర్, సంగమేశ్వర్, అశోక్, వెంకట్‌లు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని, ఒకరి మతాన్ని మరొకరు గౌరవించాలన్నారు. అనంతరం గురుస్వాములు మైనార్టీలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మైనార్టీ అసోసియేషన్ సభ్యులు ఎండి.యాదుల్, సాజిద్, ఖలీద్, సిరాజ్, జలీల్, హఫీజ్ తదితరులున్నారు.